క్లుప్తంగా

సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలి

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు పేర్కొన్నారు. ఆరు గ్యారంటీ స్కీంల లబ్ధిదారుల ఎంపికను, గ్రామ, వార్డుల్లో సభలు నిర్వహించి ఎంపిక చేయాలని రాష్ట్రమంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పార్టీ కార్యదర్శి మల్లేష్ మాట్లాడారు. ఈవిధానం ద్వారా అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నాయకులు పడాల శంకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

డీఏలను విడుదల చేయాలి



బోధన్: రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయి డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం నిర్వహించిన అసోసియేషన్ డివిజన్ కమిటీ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్‌సీని 30శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం అసోసియేషన్ డివిజన్ ప్రతినిధి, విశ్రాంత ఉపాధ్యాయురాలు సరోజనమ్మను సన్మానించారు. జిల్లా ప్రతినిధులు రాంమోహన్‌రావు, ప్రకాశం, అద్దంకి ఉషాన్, జ్ఞానేశ్వర్, వెంకట్రావ్, నర్సింగ్‌రావు, సత్యానంద్, అద్దంకి లింగయ్య, ఈవీఎల్ నారాయణ, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

అవిశ్వాసం ఆలోచనే లేదు



రెంజల్(బోధన్): దూపల్లి సొసైటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తు లాభాలు తీసుకువస్తున్న చైర్మన్ భూంరెడ్డిపై అవిశ్వాసం ఆలోచన లేదని డైరెక్టర్లు పేర్కొన్నారు. 'దూపల్లి విండో చైర్మన్ పై అవిశ్వాసం' శీర్షికతో సాక్షిలో ప్రచురితమై కథనం నియోజకవర్గంలో చర్చకు దారితీసింది. దీంతో దూపల్లి విండో కార్యాలయంలో విండో చైర్మెన్ భూంరెడ్డి అధ్యక్షతన డైరెక్టర్లు శనివారం సమావేశం నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏకాభిప్రాయంతోనే పాలకవర్గం ముందుకు సాగుతుందని, ఒకరిద్దరు చేస్తున్న అసత్య ప్రచారాల వల్ల విండోకు చెడ్డ పేరు వస్తుందన్నారు. లాభాలు ఆర్జిస్తున్న విండోను అప్రతిష్టపాలు చేసేందుకు కొందరు నిందలు మోపుతున్నారని ఆరోపించారు. అవిశ్వాసం అక్కరలేదని, ఎవరైనా ముందుకు వస్తే తానే స్వచ్ఛందంగా రాజీనామా చేసి తప్పుకుంటానని చైర్మన్ భూంరెడ్డి వివరించారు. డైరెక్టర్లు కాశం సాయిలు, నీరడి రవి, గంగన్న, రాంరెడ్డి, గంగారాం, రాజు, దేవీచంద్, సాయిలు, సాయమ్మ, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

16న కబడ్డీ టోర్నమెంట్

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామంలో ఈ నెల 16న అండర్ -12 ప్రా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ఆర్మూర్, బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల వారు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గలవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కబడ్డీ టోర్నమెంట్ రోజు క్రీడాకారులు తమ ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. వివరాలకు గోపడి గంగారెడ్డి (94416 08639), రాజారెడ్డి (94416 44625)ను సంప్రదించాలన్నారు.

చిన్నారులకు క్రీడాపోటీలు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో శనివారం పీవో డబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య మాట్లాడుతూ.. రోజువారి పనులతో సతమతమవుతున్న చిన్నారులు, యువతకు ఇలాంటి క్రీడాపోటీలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయన్నారు. క్రీడలతో సోదరభావం పెంపొందుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. నాయకులు ఎస్‌కే అషుర్, సాయిబాబా, మురళి, వాసరి మోహన్, గౌర, లలిత, శకుంతల, బాలమణి రజిత, సమీనా, శారద తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ: సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ఐక్యత మహాసభల వాల్ పోస్టర్లను శనివారం మండలకేంద్రంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. పార్టీ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. ఖమ్మంలో మార్చిలో నిర్వహించే మహా సభలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. మూడు కమ్యూనిస్టు పార్టీల ఐక్యత కార్మిక కర్షక విద్యార్థి మేధావులకు స్ఫూర్తిదాయకంగా నిలవనుందన్నారు. నాయకులు బాబన్న, దామోదర్, లింబాద్రి, రమేష్, సాయారెడ్డి, అనీస్, కిషోర్, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు షురూ!

- ఆర్మూర్‌లో కిటకిటలాడుతున్న పతంగులు, రంగుల దుకాణాలు



దుకాణాల్లో రంగులు విక్రయిస్తున్న నిర్వాహకులు



ఆర్మూర్‌లో పతంగులను కొనుగోలు చేస్తున్న యువకులు

ఆర్మూర్‌టౌన్: చిన్నారులు, యువత, మహిళలకు ఇష్టమైన సంక్రాంతి సంబురాలు పట్టణంలో ప్రారంభమయ్యాయి. ఉద్యోగ, ఉన్నత విద్య కోసం ఎక్కడెక్కడో స్థిరపడ్డవారు సంక్రాంతిని కుటుంబ సభ్యులతో జరుపుకోవడానికి ఇంటికి చేరారు. అలాగే మార్కెట్లో సంక్రాంతికి ప్రధానమైన పతంగులు, ముగ్గుల కోసం రంగుల అమ్మకాల సందడి ప్రారంభమైంది. పట్టణంలో పలుచోట్ల రోడ్లపై ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాళ్లలో ఆకర్షణీయమైన పతంగులు విక్రయిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో తయారైన విభిన్న రూపాల్లో గల పతంగులను నిర్వాహకులు దిగుమతి చేసుకుంటున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పతంగుల ధరలు రెట్టింపు అయ్యాయని వ్యాపారులు అంటున్నారు.

రంగులకు భలే గిరాకీ..

సంక్రాంతి పండుగ వచ్చిందంటే మహిళలకు ముందుగా గుర్తుకువచ్చేది రంగురంగుల ముగ్గులు. ఇంటిముందు ముగ్గులు వేయడం, వాటిమధ్యలో గొబ్బెమ్మలు పెడుతూ, అన్నిరకాల ధాన్యాలు వేసి పూజలు నిర్వహిస్తారు. పండుగకు ముగ్గులు అందంగా అలంకరించేందుకు రంగులను కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో రంగుల ప్యాకెట్లు రూ. 10, కిలో రూ.120 చొప్పున విక్రయిస్తున్నారు. పట్టణంలో ప్రధాన కూడలి వద్ద తోపుడు బండ్లపై రంగులను విక్రయిస్తున్నారు. రంగులను కొనుగోలు చేసేందుకు మహిళలు ఆసక్తి కనబరుస్తున్నారు.

గాలిపటం మాంజాతో జాగ్రత్త..

గాలిపటాలను ప్రమాదకర చైనా మాంజాతో ఎగురవేయద్దు. దీంతో చేతులు కోసుకుపోతాయి. అయినా చైనా మంజాపై నిషేధం ఉంది. పిల్లలను రోడ్లపై గాలిపటాలు ఎగురవేసీయవద్దుద్దు, తెగిన గాలి పటాలను పట్టుకోవడానికి రోడ్లపై పరుగులు పెట్టకుండా జాగ్రత్త పడాలి. ప్రహరీ లేని బంగ్లాలపై చిన్నారులను గాలి పటాలను ఎగురవేయనీయద్దు. విద్యుత్ తీగలపై పడిన పతంగులను చిన్నారులు ముట్టుకోకుండా చూడాలి.

మూడురోజుల పండుగ..



తెలుగు వారు మూడు రోజుల పాటు జరుపుకునే పండుగ సంక్రాంతి. భోగి మంటలతో ప్రారంభమై సంక్రాంతి రోజున రంగవల్లులు, గాలి పటాలను ఎగురవేస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకుంటాం. అలాగే ఆరోగ్యాన్ని అందజేసే పిండి వంటలు చేసుకోవడం పండుగ ఆనవాయితీ.

– గౌతమి, ఆర్మూర్

కాంతులు నింపే సంక్రాంతి..



సంక్రాంతి అందరి ఇళ్లలో కాంతులు నింపే పండుగ. ఉన్నత విద్య, ఉద్యోగ రీత్య ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారందరు సంక్రాంతి సందర్భంగా తమ స్వగ్రామాలకు చేరుకుని పండుగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. సంక్రాంతి పండుగను మా కుటుంబ సభ్యులందరం కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉంటుంది.

–సంజన, ఆర్మూర్

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



ఆర్మూర్‌లో ముగ్గులు వేస్తున్న యువతులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని చిన్నబజార్‌లోగల లక్ష్మీనారాయణ మందిరం ఆవరణలో శనివారం క్షత్రీయ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు హజారి మదన్ మోహన్, భారడ్ గంగా మోహన్, ముగ్గుల పోటీల కన్వీనర్ సాత్ పుతే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వందమంది యువతులు, విద్యార్థినులు పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు కౌన్సిలర్లు సంగీత ఖాందేష్, అల్జాపూర్ రేవతి బహుమతులు అందజేశారు. సమాజ్ ప్రతినిధులు రెడ్డి ప్రకాష్, గటడి కిషన్, జెస్సు ఆనంద్, కోశాధికారి వైద్య సంజయ్, హజారీ రమేష్, షికారి శ్రీనివాస్, సంతని విజయ్, బారడ్ రమేష్, సభ్యులు గట్టడి సత్యనారాయణ, బొబిడే గంగా కిషన్, డీకే శ్రీహరి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





పోతంగల్‌లో కేంద్ర పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు.. నవీపేటలో మాట్లాడుతున్న సర్పంచ్

రుద్రూర్: కేంద్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పోతంగల్ మండలం హంగర్గాఫారం, పోతంగల్ గ్రామాల్లో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్‌లను అధికారులు ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్త రాజీకుమార్, హెచ్‌ఈవో గోవర్ధన్, ఏఈవో సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నవీపేట సర్పంచ్ ఆ సోల్ల శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని జీపీ ఆవరణలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఉప సర్పంచ్ మల్లేష్, ఐకేపీ ఏపీఎం భూమేశ్వర్‌గౌడ్, ఎంపీవో రామకృష్ణ పాల్గొన్నారు.

సమన్వయ లోపం.. ప్రజలకు శాపం



రాజానగర్‌లో చిన్నారితో కలిసి కల్వర్టును దాటేందుకు ఇబ్బందులు పడుతున్న మహిళ

- నందిపేట్ మండల కేంద్రంలో నిలిచిన కల్వర్టు నిర్మాణ పనులు
- పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యమంటూ సర్పంచ్ ఆరోపణ
- నిర్మాణ పనులు పంచాయతీ బాధ్యతని అధికారుల దాటవేత

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని రాజానగర్ కాలనీలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ లోపం కారణంగా కల్వర్టు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కాలనీలో హన్మన్ మందిరం నుంచి నటరాజ్ టాకీస్ సమీపం వరకు సీసీ రోడ్డులను ఆరు నెలల క్రితం సీసీ రోడ్డు పనులు ప్రారంభించి, పూర్తిచేశారు. పనుల్లో భాగంగా రోడ్డు మధ్యలో ఉన్న కల్వర్టునూ కూల్చి వేశారు. కానీ కల్వర్టు నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఆ రోడ్డు గుండా గత ఆరు నెలలుగా ప్రయాణాలు నిలిచిపోయాయి.

ఒకరిపై ఒకరు ఆరోపణలు..

కల్వర్టు విషయమై కాలనీవాసులు, ప్రజలు స్థానిక సర్పంచు, ప్రజాప్రతినిధులను పలుమార్లు నిలదీయగా నిర్మాణం కోసం రాడ్లు వేసి వదిలేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తమకు సంబంధం లేదంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ సమస్యను గాలికి వదిలేశారు. ఈ మార్గం గుండా రాజానగర్ కాలనీ వాసులతో పాటు చుట్టు పక్కల గ్రామాల వారు రాకపోకలు సాగిస్తారు. కల్వర్టు నిర్మాణం నిలిచిపోవడంతో పాత రోడ్డులోనైనా చిన్నపాటి ఇబ్బందులతో రాకపోకలు చేసేవారిమని, ఇప్పుడు ఉన్న రోడ్డు పనికి రాకుండాపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని కల్వర్టు పనులు పూర్తిచేసి రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే ఉర్దూ మీడియం వద్ద కల్వర్టు పనులు పూర్తి చేయలేదు. సీసీ రోడ్డుతో పాటు కల్వర్టు పనులు వెంటనే చేపట్టాలని చెప్పాం. కానీ సీసీ రోడ్డు పనులు చేపట్టి కల్వర్టు పనులు మరిచిపోయాడు. కాంట్రాక్టరు పిలిచి మాట్లాడి, కల్వర్టు పనులు పూర్తి చేయిస్తాం.

– సంబారు వాణి తిరుపతి, సర్పంచ్, నందిపేట

జీపీ నిధులతో చేపట్టారు..

రాజానగర్‌లోని ఉర్దూ మీడియం బడి వద్ద కల్వర్టు పనిని జీపీ నిధులతో సర్పంచు చేపట్టారు. ఆ పనికి కాంట్రాక్టరుకు ఎలాంటి సంబంధం లేదు. వెంటనే పనులు చేపట్టి కల్వర్టు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.

–బాలాజీ ఏఈ, పంచాయతీరాజ్

ఆధ్యాత్మికం..

రేపు సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఎల్‌బీఎస్ నగర్ కాలనీలోగల సాయిబాబా ఆలయం 24వ వార్షికోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి అశోక్‌రావ్ కులకర్ణి ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం నామస్మరణ, హారతి, అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సాయంత్రం పల్లకీసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బాబా ఆశీస్సులు పొందాలని కోరారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



వేల్పూర్: మండలంలోని పడగల్ ఒడ్డెర కాలనీలో శనివారం అయోధ్యశ్రీరాముడి అక్షింతలను హిందూ సంఘాల ప్రతినిధులు ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక హనుమాన్ మందిరం వద్ద అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం



జలాల్‌పూర్‌లో రంగనాథుడి ఆలయం

బాల్కొండ: మెండోరాలోని కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో శనివారం గోదాదేవీ రంగనాథుల కల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగాణంలో అన్నదానం నిర్వహించారు.

కల్యాణానికి ముస్తాబు..

బాల్కొండ మండలం జలాల్‌పూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించే గోదాదేవి, రంగనాథుడి కల్యాణం కోసం రంగనాథుడి ఆలయం ముస్తాబైంది. ఆలయ ప్రాంగాణంలో పచ్చని పందిరి వేసి, ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ, వీడీసీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కల్యాణం అనంతరం అన్నదానం ఉంటుందని తెలిపారు.



మెండోరాలో గోదాదేవి- రంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

తల్లిదండ్రులు పిల్లలతో స్నేహభావం కలిగిఉండాలి



మాట్లాడుతున్న జడ్జి సునీతకుంచాల

నిజామాబాద్‌అర్బన్: తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహభావంతో ఉండాలని జిల్లా జడ్జి సునీత కుంచాల పేర్కొన్నారు. నగరంలోని నిర్మల హృదయ పాఠశాల 63వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జడ్జి సునీత కుంచాల ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, మన పిల్లలే మన భవిష్యత్ అని అన్నారు. ఈ పాఠశాల ఆవరణంలోకి అడుగుపెట్టగానే తన స్కూల్ జ్ఞాపకం వచ్చిందని అన్నారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్మల హృదయ పాఠశాల సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలకు మంచి చెడు గురించి చెప్పాలని అన్నారు. ప్రెసిడెంట్ రెవ మార్గరెట్ మేరీ, (సీఎస్‌ఏ) మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ముఖ్య అతిథులను పాఠశాల తరఫున సత్కరించారు. అదేవిధంగా పలువురు విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

సైకిల్ యాత్ర సభ్యులకు సన్మానం



సైకిల్‌యాత్ర సభ్యులను సన్మానిస్తున్న బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ ప్రతినిధులు

ఆర్మూర్‌టౌన్: నిజామాబాద్ నుంచి అయోధ్యకు సైకిల్ యాత్ర చేస్తున్న బజరంగ్ దళ్ కార్యకర్తలకు శనివారం ఆర్మూర్‌లో బజరంగ్ దళ్ విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అలాగే ఆర్మూర్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌వో సురేష్‌బాబుకు అయోధ్య అక్షింతలను అందజేశారు. ఆర్‌ఎస్‌ఎస్ నగర కార్యవాహ తిరునగిరి సాగర్, వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, ఆర్మూర్ వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు గట్టాడి గంగాచరణ్, బోచ్కర్ నిఖిల్, అజయ్, కత్తి శ్రీను, కందూరు ప్రవీణ్, రవీందర్ బారడ్ కిరణ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి



సిరికొండ: మండలకేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించినట్లు వారు తెలిపారు. లొంక ఆలయానికి త్రీ ఫేజ్ విద్యుత్, దొండ్ల వాగుపై వంతెన, కామారెడ్డి వైపు వెళ్లే మార్గంలో చర్చి వద్ద వాగుపై వంతెన, సిరికొండ సబ్ స్టేషన్ వద్ద వంతెన, వైకుంఠదామాల నిర్మాణాలకు నిధు లు మంజూరు చేయాలని విన్నవించారు. వీటి పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. నాయకులు దిగంబర్, మహేష్‌రెడ్డి, శోభన్, ఆసిఫ్, సంజీవ్, భాస్కర్‌రెడ్డి, లింభన్న, రాజేందర్‌గౌడ్, గంగాధర్, జేజీఆర్, మహేందర్ తదితరులు ఉన్నారు.

పేదలకు అన్నదానం



చిక్లిలో పేదలకు అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని చిట్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇటుకలు తయారు చేసే కార్మికులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు దారం భూమన్న, గోపీనాథ్, చిన్నయ్య, పిస్క గంగాధర్, జగదీశ్వర్ గౌడ్, జనార్ధన్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మామిడిపల్లిలో..

పెర్కిట్: మామిడిపల్లి తపస్వీ తేజో నిలయంలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని క్లబ్ అధ్యక్షుడు మోహన్ దాస్, హేమలత దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. క్లబ్ సభ్యులు రూపాలి నర్సయ్య, అంబల్ల తిరుపతి, చెన్న రవి కుమార్, లోచర్ చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్ చావ్ల తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ల ఆవిష్కరణ

నిజామాబాద్ సిటీ: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాద్ డివిజన్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విరివిగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాఘవాపురం గోపాలకృష్ణాచార్య, కోశాధికారి శ్రీధర్‌చారి, డివిజన్ అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు రాంచందర్, కోశాధికారి కాళీదాస్, సభ్యులు ప్రకాశ్, రమేశ్, శ్రీనివాస్, విజయ్ కుమార్, గంగయ్య, సుమన్ పాల్గొన్నారు.

అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని డీఐఈవో కార్యాలయంలో శనివారం తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రఘురాజ్ ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు మామిడి విట్టల్, రాము, గుడిసెల శ్రీనివాస్, జోహాన్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – సైంధవ్ (తెలుగు)- 10.00, 1.00, 7.05, 10.05 మేరీ క్రిస్మస్ (తెలుగు) 4.00

స్క్రీన్-2 – గుంటూరు కారం (తెలుగు)- 9.00, 12.20, 3.40, 7.00, 10.20

స్క్రీన్-3 – గుంటూరు కారం (తెలుగు)- 09.10, 12.30, 3.50, 7.10, 10.30
నా సామిరంగ (తెలుగు) 10.45

స్క్రీన్-4 – నా సామిరంగ (తెలుగు)- 10.20, 1.30, 4.40, 7.50
హనుమాన్ (తెలుగు) - 10.20